# పబ్లిసిటీ పాలనకు ప్రజల రెడ్ సిగ్నల్ మళ్లీ అధికారంలోకి వైఎస్సార్ కాంగ్రెస్!

**కూటమి ప్రభుత్వంపై పెరుగుతున్న ప్రజా వ్యతిరేకత**

**జగనన్న పాలనకే ప్రజల తీర్పు స్పష్టం : ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** దరాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో పూర్తిగా విఫలమైన కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఇప్పటికే తీర్పు చెప్పారని, పబ్లిసిటీ రాజకీయాలే తప్ప పనితనం లేని పాలనపై తీవ్ర వ్యతిరేకత నెలకొందని పాడేరు శాసన సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజల గుండెల్లో బలంగా నిలిచిన జగనన్న సంక్షేమ పాలన మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. పాడేరు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి సంస్థాగత నిర్మాణ విస్తృత సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అరకు ఎంపీ డా. గుమ్మ తనూజ రాణి , ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి , అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ , అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం , జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర , అరకు మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ , పాడేరు మాజీ ఎమ్మెల్యే, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి , మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు , పాడేరుఅరకు నియోజకవర్గాల పరిశీలకులు ఏడువాక సత్యారావు సహా పలువురు కీలక నాయకులు పాల్గొన్నారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక ఈ సందర్భంగా ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ, “వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి కార్యకర్తకు అండగా నిలవాలనే సంకల్పంతో పార్టీని ముందుకు నడిపిస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అసలైన శక్తి క్రియాశీల కార్యకర్తలే. కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు తప్పనిసరిగా ఉంటుంది” అని స్పష్టం చేశారు. గ్రామ స్థాయి నుంచే గెలుపు వ్యూహం మండల స్థాయి నుంచి పంచాయితీ స్థాయి వరకు గ్రామ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేసి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ స్థానాలను పూర్తిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జగనన్నే మళ్లీ సీఎం ప్రజా సంక్షేమమే ఎజెండాగా సాగిన జగనన్న పాలనను ప్రజలు ఎప్పటికీ మరచిపోరని, అదే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తుది తీర్పుగా మారుతుందని విశ్వేశ్వర రాజు ధీమా వ్యక్తం చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రిగా చేయడమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ బలోపేతానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో విద్యుత్ విప్లవం దేశంలోనే తొలిసారి ఛార్జీల తగ్గింపు

**: రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు. పాడేరు కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వీర్యమైన విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టి ప్రజలకు ఊరటనిచ్చే విధంగా సంస్కరణలు అమలు చేస్తోందన్నారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగి సుమారు రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై పడిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేల కోట్ల ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ ప్రజలపై ఒక్క రూపాయి భారం కూడా పడనీయకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ట్రూడౌన్ అమలుతో యూనిట్‌కు 13 పైసలు విద్యుత్ ధర తగ్గిందని, అక్వా రైతులకు యూనిట్ ధరను రూ.1.50కి తగ్గించి భారీ ఊరట కల్పించిందన్నారు. అలాగే తక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేస్తూ ఖర్చులు తగ్గిస్తున్నామని, సోలార్‌పవన విద్యుత్‌కు ప్రాధాన్యతనిస్తూ పునరుత్పాదక శక్తి విస్తరణే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని కిడారి శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల మాజీ అధ్యక్షులు బుజ్జి బాబు, బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు, దారేలా సర్పంచ్ పాండు రంగ స్వామి, మాజీ క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్, బూత్ ఇంచార్జి రవీంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ లో ఘనంగా సంక్రాంతి సంబురాలు





**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్ నందు గల సెయింట్ మేరీస్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీలత రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పండగ నేపథ్యాన్ని దానిలోని సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకోవలసిన అవసరం ఉందని పండగలు మనలోని ఒంటరి తనాన్ని పోగొట్టి మనమందరం ఒక్కటే అనే భావనను మనలో నూతన ఉత్సాహాన్ని నింపుతాయని తెలిపారు. కవి వ్యాఖ్యాత తెలుగు ఉపాధ్యాయులు పాఠశాల పి.ఆర్. ఓ. రంగరాజు ప్రసాద్ సంక్రాంతి పండగ విశిష్టతను జరుపుకోవలసిన అవసరాన్ని విద్యార్థులకు చక్కగా వివరించారు. బాలికలకు నిర్వహించిన ముగ్గుల పోటీల లో రంగరాజు సంధీష , గీతాంజలి ,త్రివేణి న్యాయ నిర్ణేతలుగా విచ్చేశారు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జైమోన్ థామస్ , జైపాల్ రెడ్డి, రాజిరెడ్డి, ప్రమీల, నర్మద, శైలజ, వాణిశ్రీ, సరిత, సంపత్ పృథ్వీ సాగర్ గుణవర్ధన్, హేమలత, నరసింహా, రాజు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# పేర్లు రాసుకుంటే నాయకులు కాలేరుడ పార్టీ కోసం పోరాడాలి!

**పనిలేని పదవులకు వైసీపీలో స్థానం లేదు**

**నిబద్ధత లేని నేతలపై బహిరంగ అసంతృప్తి అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం**




**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే ధోరణికి ఇకపై తెరదించాల్సిందేనని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం స్పష్టమైన, ఘాటైన హెచ్చరిక చేశారు. పార్టీ పేరు చెప్పుకొని పదవులు అనుభవిస్తూ, కష్టపడకుండా కేవలం పేర్లు నమోదు చేసుకోవడానికే పరిమితమయ్యే నేతలు వైసీపీకి అవసరం లేదని ఆయన తేల్చిచెప్పారు.దఅల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గంలోని లోచలి పుట్టులో ఉన్న ఏఎస్ఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షుడు & పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు క్యాంప్ కార్యాలయంలో, ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి విస్తృత సమావేశంలో రేగం మత్స్యలింగం పాల్గొని పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. కమిటీలు పదవుల కోసం కాదు పోరాటాల కోసం అరకు నియోజకవర్గంలో గ్రామ కమిటీల నియామక ప్రక్రియ పూర్తయిందని ఆయన తెలిపారు. మైదాన ప్రాంతాలతో పోలిస్తే ఏజెన్సీ ప్రాంతాల్లో సామాజిక పరిమితులు ఉన్నప్పటికీ మహిళ, రైతు, యువజన, విద్యార్థి తదితర అనుబంధ విభాగాల కమిటీల నియామకాలు పూర్తి చేసినట్లు వెల్లడించారు. అయితే, “కొంతమంది కమిటీ పేరుతో కేవలం హాజరు నమోదు చేసుకుంటున్నారు తప్ప, పార్టీ కోసం పనిచేయాలనే తపన వారికి కనిపించడం లేదు” అంటూ ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడని వారెందుకు? పార్టీ బలోపేతానికి కృషి చేయని వ్యక్తులు వైసీపీ పేరు చెప్పుకొని పదవులు అనుభవించడం ఎందుకని సభాముఖంగా ప్రశ్నించారు. “వైసీపీ పదవులు అలంకారాలు కావుడ అవి బాధ్యతలు” అని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, ప్రజావ్యతిరేక నిర్ణయాలు, అరాచకాలను గ్రామగ్రామానా ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కమిటీలదేనని పేర్కొన్నారు. కాగితాలపై నాయకత్వం కాదు మట్టిలో పనిచేసే నాయకత్వమే పార్టీకి అసలైన బలమని వ్యాఖ్యానించారు. గ్రౌండ్ లెవెల్ కార్యకర్తలే వైసీపీ భవిష్యత్ గ్రామస్థాయి నుంచి ఉద్యమాత్మకంగా పనిచేసే నిక్కరసైన కార్యకర్తలను తయారు చేయడమే లక్ష్యమని, భవిష్యత్తులో పార్టీ అధికారంలోకి రావాలంటే ఇప్పటినుంచే పోరాటానికి సిద్ధం కావాలని రేగం మత్స్యలింగం పిలుపునిచ్చారు. ప్రముఖ నేతల హాజరు ఈ సమావేశానికి అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనుజరాణి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్, నియోజకవర్గ పరిశీలకులు ఏటివాక సత్యారావు హాజరై పార్టీ శ్రేణులకు మార్గనిర్దేశం చేశారు. అలాగే మాజీ ఎమ్మెల్యేలు కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి, చెట్టి ఫాల్గుణ, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య, జిల్లా, మండల స్థాయి నాయకులు, జడ్పిటిసిలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి చొరవతో,



**సామాన్యుని అస్త్రం** చామనపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యలపై ప్రజాబాట కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపెల్లి డి జి రాజా బ్రహ్మాచారి,ాణ ఠాగూర్ విజయ గోపాల్ సింగ్,గార్ల సమక్షంలో చామనపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి అన్ని వార్డులను తిరిగి లూజ్ లైన్ పోలు కానీ నూతన పోలు కానీ గ్రామం మొత్తం తిరిగి గ్రామ ప్రజలకు సమస్య పరిష్కారానికి ఏఈ మైపాల్ రెడ్డి ఖిలవనపర్తి సెక్షన్ స్టాప్ తో సర్వే నిర్వహించడ మైనది ఇట్టి సమస్యలను మంత్రి లక్ష్మణ్ కుమార్ గారి విద్యుత్ శాఖ ద్వారా పరిష్కరిస్తామని డి జి రాజ బ్రహ్మాచారి తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు,ఉప సర్పంచ్ తీగుల్ల కవిత సతీష్ రెడ్డి,వార్డు సభ్యులు, బుసరాజుల శ్రీను,మందపల్లి సాయిరాం,రాపెల్లి శ్రీకాంత్,బేధగం హారిక అంజి,నిట్టు లక్ష్మి రాయలింగు,దాసరి సాగర్,పాల్గొన్నారు,

## జనగామలోని ఆదర్శ హై స్కూల్ సంక్రాంతి సంబరాలు




**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామలోని ఆదర్శ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం రోజు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి ఈ ఉత్సవంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పోషకులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు సంక్రాంతి ముగ్గులతో, రంగవల్లులతో ఆటపాటలతో అలంకరణలతో, గొబ్బెమ్మలతో, భోగి వంటకాలతో భోగి మంటలతో, హరిదాసు సంకీర్తనలతో నాట్యాలతో గాలిపటాలతో కళకళలాడింది ఈ ఉత్సవాన్ని ప్రిన్సిపాల్ శ్రీమతి పిన్నింటి స్వాతి రెడ్డి, కరెస్పాండెంట్ పిన్నింట్ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారు అందరికీ శుభాకాంక్షలు తెలియ జేశారు

# అర్హులైన ప్రతి మైనార్టీకి స్వయం ఉపాది కొరకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలి



**ఎండి అక్తర్, మైనార్టీ ఆవాజ్ జనగామ జిల్లా నాయకులు**

**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఆవాజ్ జనగాం పట్టణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జాహెద బేగం అధ్యక్షత వహించగ ఆవాజ్ జనగాం జిల్లా కార్యదర్శి ఎండి అజారుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా నాయకులు ఎండి అక్తర్ గారు మాట్లాడుతు అర్హులైన ప్రతి పేద మైనార్టీ కుటుంబాలకు జీవనోపాధి కింద కుట్టు మిషన్లు మరియు మైనార్టీ కార్పొరేషన్ నుండి అర్హులైన పెద ముస్లిం మైనారిటీలకు ఆర్థిక సహాయం అంధించాలని అన్నారు. ఓబిఎంఎంఎస్ ద్వారా రాజీవ్ యువ వికాస్ పధకానికి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికీ వెంటనే బ్యాంకు లింకేజ్ మరియు సిబిల్ స్కోర్ తొ సంబందం లేకుండా ఎటువంటి షరతులు విధించకుండా మైనారిటీ పేదలకు తక్షణమే రుణాలు మంజూరు చేయాలి అన్నారు. లేని పక్షాన మైనార్టీలను అందరినీ ఏకం చేసి ఆందోళనలు పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎండి ఇబ్రాహీం, అములు, ఫారహీన్, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో ఘనంగా మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు

**మైనంపల్లి హనుమంతరావు పుట్టినరోజు సందర్భంగా మహంకాళి ఆలయానికి 10,000 విరాళం అందజేసిన ఉప్పల ప్రవీణ్ ..**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** మైనంపల్లి హనుమంతరావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి అన్నారు శనివారం మైనంపల్లి హనుమంతరావు జన్మదినం సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయానికి 10 000 రూపాయలు విరాళం అందజేసిన కాంగ్రెస్ యువ నాయకుడు ఉప్పల ప్రవీణ్ అనంతరం మహంకాళి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి, మైనంపల్లి ఆయురారోగ్యాలు, ప్రజాసేవలో మరింత పురోగతి సాధించాలని అమ్మవారి ఆశీస్సులు కోరారు ఈ సందర్భంగా టి పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసం, సంస్కృతి, సంప్రదాయాలకు ఎల్లప్పుడూ గౌరవం ఇస్తుందని అన్నారు. మైనంపల్లి జన్మదినాన్ని ఆలయంలో ప్రత్యేక పూజలతో జరుపుకోవడం శుభప్రదమని, ఆయనకు మరింత బలం, ఆశీర్వాదం లభిస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప్పల ప్రవీణ్ గుప్తా, కాంగ్రెస్ మైనార్టీ రాష్ట్రనాయకులు ఇక్బాల్,ఆత్మ కమిటీ డైరెక్టర్లు నాయిని భవాని తిరుపతి,సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, కృపానందం, గజ్వేల్ టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నేత నాగరాజు, మండల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బాలయ్య గారిఎరాజు గౌడ్, టిల్లు రెడ్డి, మైనార్టీ నాయకులు మహమ్మద్ జానీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సమీర్,ప్రభాకర్ గౌడ్, కొండ రవి, మామిడి మహేష్, మీర్జా జమీర,చర్లపల్లి రవి, మైస నాగరాజు, రాజిరెడ్డిపల్లి రాజు, చంద్రం, బీడీకల్ని రాజు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు ప్రశాంతి,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

